పత్తి కొనుగోలు నిలిపివేత

బోథ్, డిసెంబర్ 14: బోథ్‌లోని స్వప్న, సాయిదత్త జిన్నింగ్ మిల్లుల్లో ఆది, సోమవారాల్లో పత్తి కొనుగోలు నిలిపివేస్తున్నట్లు మార్కెట్ కమిటీ కార్యదర్శి విఠల్ తెలిపారు. ఆయా జిన్నింగ్ మిల్లుల్లో పత్తి నిలువలు అధికంగా ఉన్నందున కొనుగోలు తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. మంగళవారం కొనుగోలు యథావిధిగా జరుగుతాయని తెలిపారు. రైతులు గమనించాలని కోరారు.

ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఎన్నిక

ఇచ్చోడ(సిరికొండ), డిసెంబర్ 14 : సిరికొండలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మందకృష్ణ ఆదేశాల మేరకు శనివారం గ్రామల కమిటీని ఎన్నుకున్నారు. గ్రామాధ్యక్షుడిగా ఓరగంటి వెంకటేశ్ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా కొలపురి లక్ష్మణ్ మాదిగ, ఉపాధ్యక్షుడిగా బెజ్జంకి వెంకటేశ్ మాదిగ, కార్యదర్శులుగా ఉపేందర్ మాదిగ, చందు, సాయికుమార్, శేఖర్, రాజు, గంగన్న మాదిగ, గైక్వాడ్ విఠల్ మాదిగ, కొత్తురి పోశన్న మాదిగ, గైక్వాడ్ సుభాష్ మాదిగను ఎన్నుకున్నారు.

బోథ్‌లో 2.44 లక్షల క్వింటాళ్ల పత్తి కొనుగోలు

బోథ్‌లోని ఓ జిన్నింగ్ ఫ్యాక్టరీలో పత్తి నిలువలు

బోథ్, డిసెంబర్ 14 : బోథ్ మార్కెట్ పరిధిలో సీసీఐ, ప్రైవేట్ వ్యాపారుల ఆధ్వర్యంలో శనివారం వరకు 2,44,319 క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేసినట్లు మార్కెట్ కమిటీ కార్యదర్శి విఠల్ తెలిపారు. సీసీఐ ద్వారా 12,832 మంది రైతులకు చెందిన 2,28,202 క్వింటాళ్ల, ప్రైవేట్ వ్యాపారులు 1091 మంది రైతులకు చెందిన 16,117 క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు. బోథ్‌లోని స్వప్న జిన్నింగ్ ఫ్యాక్టరీలో 36,610, రాఘవేంద్రలో 37,475, సాయిదత్తలో 36,309, పొచ్చెరలోని సాయిబాబాలో 38,153, నేరడిగొండలోని దర్శన్ జిన్నింగ్ ఫ్యాక్టరీలో 37,712, సొనాలలోని గురుసాహెబ్ చందలో 41,942 క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు.

సోయా రైతుల అవస్థలు

సంచులను స్టిచ్చింగ్ చేస్తున్న సిబ్బంది

బోథ్, డిసెంబర్ 14: బోథ్ మార్కెట్ కమిటీ యార్డులో మార్క్‌ఫెడ్, సహకార సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన సోయాబీన్ కొనుగోళ్లలో అమ్మకానికి తీసువచ్చిన రైతులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఈ నెల 5వ తేదీ వరకు యార్డులో ఉన్న సోయాబీన్‌ను కొనుగోలు చేశారు. అయితే బార్ కోడ్ రసీదులు అందుబాటులో లేకపోవడంతో తూకం వేసిన సంచులను స్టిచ్చింగ్ చేయలేకపోయారు. దీంతో రైతులు నాలుగైదు రోజులుగా మార్కెట్ యార్డులోనే సంచులకు కాపాల ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. మార్క్‌ఫెడ్ అధికారులు స్పందించి వెంటనే సోయాబీన్ సంచులను గోదాములకు తరలించేలా ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

బజార్‌హత్నూర్: లబ్ధిదారుడికి సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేస్తున్న బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్

బజార్‌హత్నూర్, డిసెంబర్ 14 : బజార్‌హత్నూర్ మండలం గిర్నూర్ గ్రామానికి చెందిన సుధాకర్‌కు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయాలుకావడంతో వైద్య సేవల కోసం సీఎంఆర్ఎఫ్ కోసం దరఖాస్తు చేసుకోగా రూ.27వేలు మంజూరయ్యాయి. శనివారం నేరడిగొండలోని తన నివాసంలో బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ బాధితుడికి చెక్కు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ రాజారాం, నాయకులు చిల్కూరి భూమయ్య, లక్ష్మణ్, సకేశ్, చైతన్య, ప్రేందాస్, అరుణ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన నాయిబ్రాహ్మణ సంఘం సభ్యులు

బోథ్, డిసెంబర్ 14 : బోథ్ నాయి బ్రాహ్మణ సంఘం సభ్యులు శనివారం నేరడిగొండలోని క్యాంపు కార్యాలయంలోఎమ్మెల్యే జాదవ్ అనిల్‌ను కలిశారు. సంఘం సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. కలిసిన వారిలో సంఘం సభ్యులతో పాటు మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ప్రశాంత్, వినయ్ ఉన్నారు.

కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి శూన్యం

మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాజగంగన్న

ఖానాపూర్ టౌన్, డిసెంబర్ 14: బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధి పనులకు కాంగ్రెస్ ప్రభుత్వం శిలాఫలకాలు ఏర్పాటు చేసి ప్రారంభోత్సవాలు చేయడం తప్ప కొత్తగా చేసిందేమిలేదని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తాళ్లపల్లి రాజగంగన్న అన్నారు. శనివారం ఖానాపూర్‌లోని బీఆర్ఎస్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా ఉండి ఇప్పటి వరకు పదుల సార్లు జిల్లాకు వచ్చి నూతన పనులు చేపట్టి నిధులు మంజూరు చేయకుండా గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులను కాంగ్రెస్ హయాంలో జరిగిన అభివృద్ధిగా చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ ఏడాది పాలనలో అభివృద్ధి మరుగున పడి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా బీఆర్ఎస్ పార్టీపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడడం తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేమి లేదన్నారు. ఇప్పటికి రైతులకు పూర్తి స్థాయిలో రుణమాఫీ అమలు చేయడంలో విఫలమైందన్నారు. ఓవైపు ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థులకు సరైన సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రజల పక్షాన నిలబడుతున్న బీఆర్ఎస్ నాయకులపై నిర్బందకాండ సరికాదన్నారు. ప్రభుత్వం ఎన్ని అవాంతరాలు కలిగించిన ప్రజల పక్షాన పోరాడుతామన్నారు. కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు గౌరికర్ రాజు, నాయకులు అబ్దుల్ ఖలీల్, పుప్పాల గజేందర్, కొక్కుల ప్రదీప్, శ్రీను, శ్రావణ్, సుమన్, రాకేశ్, నసీర్, మహిపాల్, సల్ల వంశీ, లాజర్, అర్షద్, షేక్ షఫీ, ఇర్ఫాన్ పాల్గొన్నారు.

అధ్వానంగా కాల్వ .. పంటకు సాగునీరు అందేది ఎప్పుడు..

దస్తురాబాద్ : డిస్ట్రిబ్యూటర్ -3 కాల్వను పరిశీలిస్తున్న రాంపూర్ రైతులు

దస్తురాబాద్, డిసెంబర్ 14 : కడెం ప్రధాన కాల్వ డిస్ట్రిబ్యూటర్-3 (తూము) చెత్త, ముళ్ల పొదలతో అధ్వానంగా మారింది. శనివారం దస్తురాబాద్‌లో డిస్ట్రీబ్యుటర్-3(తూము)ను రైతులు పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాల్వలో చెత్తాచెదారంతో నిండి చివరి వరకు సాగునీరు అందడం లేదన్నారు. ఈ డిస్ట్రిబ్యుటర్ కింద దాదాపు 2వేల ఎకరాలు పంట సాగు అవుతుందన్నారు. మిషన్ భగీరథ కాల్వలో లోపల నుంచి వేయడం ద్వారా చెత్తాచెదారం దానికి తగట్టు సాగు నీరు రావడం లేదు అన్నారు. చెట్లను కొట్టి ఈ కాల్వలోనే పడేశారని పేర్కొన్నారు. అధికారులు వచ్చి మా పరిస్థితి చూడాలని కోరారు. అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తే తమకు ఈ బాధ ఉండదు అని అన్నారు. కార్యక్రమంలో రైతులు దేశమేని నర్సయ్య, పెద్ద కునారపు నర్సయ్య, గుమ్ముల పెద్ద రాజన్న, మల్లయ్య, గుమ్ముల రాజన్న, కునారపు చిన్న నర్సయ్య, రాజనర్సయ్య, చిట్యాల భీమారాజు, తదితరులు పాల్గొన్నారు.

బోల్తా పడిన ధాన్యం లారీ

ఎక్బాల్‌పూర్‌లో ధాన్యం లారీ బోల్తా

ఖానాపూర్ రూరల్, డిసెంబర్ 14: ఖానాపూర్ పీఏసీఎస్ వరి కొనుగోలు కేంద్రం నుంచి భైంసా మిల్లుకు తరలిస్తున్న ధాన్యం లారీ ఎక్బాల్‌పూర్ గ్రామం వద్ద బోల్తా పడింది. లారీలో డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. పక్కకే పెద్ద గుంత ఉన్న వడ్ల సంచులు అడ్డుగా పడిపోయి పొంచి ఉన్న ప్రమాదం నుంచి బయటపడ్డారు. లారీలో సుమారు 25 టన్నుల వడ్లను తరలిస్తునట్లు కేంద్రం నిర్వాహకులు తెలిపారు. కిందపడిన సంచులను మరో లారీ లోడ్ చేసి మిల్లుకు పంపామన్నారు.

16న ప్రజావాణి రద్దు

ఎదులాపురం, డిసెంబర్ 14 : ఈ నెల 16వ తేదీన నిర్వహించే ప్రజావాణిని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ రాజర్షి షా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 15, 16వ తేదీల్లో గ్రూప్-2 పరీక్షలు ఉన్నందున ప్రజావాణిని తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందని, జిల్లాలోని దరఖాస్తుదారులు దీనిని గమనించి కలెక్టరేట్‌కు రాకూడదని కోరారు. ఈ సందర్భంగా గ్రూప్-2 పరీక్షలు రాసే అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని, నిమిషం ఆలస్యమైనా పరీక్షా కేంద్రాలకు అనుమతి లేదని స్పష్టం చేశారు. అభ్యర్థులు మొబైల్ ఫోన్, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు, తదితర వస్తువులు తమ వెంట తీసుకురావొద్దని, పరీక్షా కేంద్రాల్లో ఎలాంటి భద్రపరిచే కౌంటర్లు లేవని, పరీక్షా కేంద్రాలకు వచ్చి ఇబ్బంది పడకుండా, పరీక్షలు ప్రశాంతంగా రాయాలని కోరారు.

నాణ్యమైన ఆహారాన్ని అందించాలి

విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్న ఏఎస్పీ అవినాశ్ కుమార్

భైంసా, డిసెంబర్ 14 : విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని పలువురు అన్నారు. మైనార్టీ గురుకుల పాఠశాలలో ఏఎస్పీ అవినాశ్ కుమార్, సాంఘిక గురుకుల పాఠశాలలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు పటేల్, కమిషనర్ రాజేశ్ కుమార్, బీసీ సంక్షేమ బాయ్స్ హాస్టల్‌ను డీఎం గోపాల్ సందర్శించి మాట్లాడారు. ఆహారంలో నాణ్యత లోపించకుండా చూడాలన్నారు. విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించాలన్నారు. ఇక్కడ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఫారూఖ్, పట్టణ సీఐ గోపీనాథ్, ఎంపీడీవో సుధాకర్, మున్సిపల్ కౌన్సిలర్ ఫయజుల్లాఖాన్, మైనార్టీ కళాశాల ప్రిన్సిపాల్ ఎంఏ జబ్బార్, బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ సుమలత, సాయి నాథ్, సురేశ్, సురక్షిత్ ఉన్నారు.

విద్యార్థినులతో కలిసి భోజనం చేస్తున్న ఏవో జాదవ్ కైలాష్

ఇచ్చోడ, డిసెంబర్ 14: విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలని ఏవో జాదవ్ కైలాస్ సూచించారు. శనివారం మండలంలోని పీఎంహెచ్ బాలికల వసతి గృహాన్ని సందర్శించారు. విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు. అలాగే సిరికొండ మండలం రాయిగూడ గిరిజన ఆశ్రమ పాఠశాలను ఎంపీవో సంతోష్ సందర్శించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. మెనూ పట్టికను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఆత్రం భాస్కర్, ఉపాధ్యాయుడు సూర్యప్రకాశ్ పాల్గొన్నారు.

బీసీ హాస్టల్ తనిఖీ

విద్యార్థులతోమాట్లాడుతున్న అధికారులు

బాసర, డిసెంబరు 14 : బాసరలోని బీసీ హాస్టల్‌ను శనివారం తహసీల్దార్ పవన్ చంద్ర, ఎస్ఐ గణేశ్‌తో కలిసి తనిఖీ చేశారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలన్నారు. విద్యార్థులతో గంట సేపు ముచ్చటించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. వారి వెంట ప్రధానోపాధ్యాయుడు నర్సయ్య, ఆర్ఐ అభిమన్యూ, ఉపాధ్యాయుడు నరేందర్, బీసీ హాస్టల్ వార్డెన్, విద్యార్థుల తల్లిదండ్రులు ఉన్నారు.

బాల్య వివాహాలు నిరోధించేందుకే కల్యాణలక్ష్మి

బోథ్: కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్న మంత్రి సీతక్క, ఎమ్మెల్యే జాదవ్ అనిల్

బోథ్, డిసెంబర్ 14: బాల్య వివాహాలు నిరోధించడానికి కల్యాణలక్ష్మి పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తున్నదని మంత్రి సీతక్క అన్నారు. శనివారం బోథ్‌లోని ఓ ఫంక్షన్‌లో నియోజకవర్గ పరిధిలోని 9 మండలాలకు చెందిన 388 మంది లబ్ధిదారులకు బోథ్ ఎమ్మెల్యే జాతవ్ అనిల్‌తో కలిసి కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం సబ్ రిజిష్టర్ కార్యాలయాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ దండే విఠల్, కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ గౌష్ ఆలం, ఐటీడీఏ పీవో ఖుష్బూగుప్తా, జేసీ శ్యామలాదేవి, ఆర్డీవో వినోద్‌కుమార్, తహసీల్దార్ సుభాష్ చందర్, ఏఎంసీ చైర్మన్ గంగారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

నేరడిగొండ, డిసెంబర్ 14 : లఖంపూర్ ఆశ్రమ పాఠశాలలో నిర్వహించిన న్యూకామన్‌డైట్ కార్యక్రమాన్ని జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క, ఎమ్మెల్యే జాదవ్ అనిల్‌తో కలిసి ప్రారంభించారు..

ఉట్నూర్ రూరల్/ఇచ్చోడ/ఇంద్రవెల్లి, డిసెంబర్ 14: ఉట్నూర్ మండలంలోని వివిధ అభివృద్ధి పనులకు జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క శంకుస్థాపన చేశారు. అదేవిధంగా 124 స్వయం సహాయక సంఘాలకు రూ.7 కోట్ల 59 లక్షల బ్యాంకు లింకేజీ చెక్కును అందజేశారు. ఐటీడీఏ అధ్వర్యంలో రూ.7.5 లక్షల ట్రైకార్ రాయితీ చెక్కును అందజేశారు. ఇచ్చోడ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క పాల్గొన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ కుమ్రం సత్యవతి కోటేశ్, వైస్ చైర్మన్ చౌహాన్ శేషారావ్, పాలకవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఇంద్రవెల్లి మండలంలోని శంకర్‌గూడ నుంచి దుబ్బగూడ గ్రామం వరకు రూ. కోటి40 లక్షలతో చేపడుతున్న బీటీరోడ్డు నిర్మాణ పనులకు మంత్రి సీతక్క ఖానాపూర్ ఎమ్మెల్యేతో కలిసి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

పారిశుధ్య పనుల పరిశీలన

ఖానాపూర్ రూరల్, డిసెంబర్ 14: ఖానాపూర్ మండలంలోని తర్లపాడు గ్రామంలో శనివారం ఎంపీవో చిక్యాల రత్నకర్ రావు పారిశుధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడువలంటే ప్రతి ఇంటి నుంచి యాజమానులు ఇంటి పన్నును చెల్లించాలన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి సురేశ్, నాయకులు సాయిరాం, గణేశ్, రాజేందర్, ప్రసాద్, గ్రామస్తులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకులఅరెస్ట్

బోథ్: పోలీసుల అదుపులో బీఆర్ఎస్ నాయకులు

బోథ్, డిసెంబర్ 14: బోథ్ మండలంలో శనివారం మంత్రి సీతక్క పర్యటన నేపథ్యంలో బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. పర్యటనకు ఆటంకం కలిగిస్తారనే నేపంతో అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మాజీ సర్పంచ్‌లు శ్రీధర్ రెడ్డి, సురేందర్ యాదవ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అల్లకొండ ప్రశాంత్, రైతు సంఘం అధ్యక్షుడు బొడ్డు శ్రీనివాస్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

బీఆర్ఎస్ నేతల ఆందోళన

ఉట్నూర్, డిసెంబర్ 14: గురుకులాల్లో ఫుడ్ పాయిజన్‌లతో విద్యార్థుల మరణాలు అరికట్టాలని ప్రశ్నించడం నేరమా అని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు, మాజీ ఎంపీపీ పంద్ర జైవంత్‌రావ్, బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు ధరణి రాజేశ్, మాజీ వైస్ ఎంపీపీ సలీం అన్నారు. శనివారం ఉట్నూర్‌లోని ఐబీలో మంత్రి సీతక్క ప్రశ్నించేందుకు వచ్చిన పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురుకులాల్లో ఫుడ్ పాయిజన్‌తో విద్యార్థులు చనిపోతుంటే పట్టించుకోవడం లేదని, ఆరు గ్యారెంటీలు అమలు చేయడం లేదని తాము మంత్రి సీతక్కను ప్రశ్నించేందుకు వెళ్లగా పోలీసులు అరెస్ట్ చేయడం సరి కాదన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఎప్పుడు నెరవేర్చుతారని ప్రశ్నించారు. అరెస్ట్‌లతో తమ ఉద్యమం ఆపలేరని పేర్కొన్నారు. గ్యారెంటీలు అమలు చేయలేని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని ఆరోపించారు. కార్యక్రమంలో నాయకులు రమేశ్, విజయ్, క్రాంతి, సోనేరావ్, సురేశ్, స్వామి, సాయి, దినేశ్, తాజ్, రాజు పాల్గొన్నారు.

బీసీ, ఎస్సీ హాస్టళ్ల సందర్శన

లోకేశ్వరం, డిసెంబర్ 14 : ప్రభుత్వం మెస్ చార్జీలను పెంచినందున విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని అదనపు కలెక్టర్ కిశోర్ కుమార్ సూచించారు. శనివారం లోకేశ్వరంలోని బీసీ, ఎస్సీ హాస్టళ్లను తహసీల్దార్ మోతీరాంతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనీసం పక్షం రోజులకు ఒకసారి తహసీల్దార్ హాస్టళ్లను సందర్శిస్తారని, ఆహారంలో నాణ్యత లోపిస్తే చర్యలు చేపడతామని తెలిపారు. విద్యార్థులకు ప్రతిరోజూ సాయంత్రం గుడ్లతో పాటు పండ్లు ఇవ్వాలని సూచించారు. హాస్టళ్లలో ప్రత్యేక ట్యూటర్స్‌ను నియమించి తరగతులు నిర్వహించాలని కోరారు. ఆహారంలో నాణ్యతా ప్రమాణాలను పరిశీలించిన తర్వాతనే విద్యార్థులకు వడ్డించాలని అన్నారు. అలాగే పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ మోతీరాం, విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

భైంసా, డిసెంబర్ 14 : భైంసాలో సీఎం సహాయనిధి చెక్కులను 25 మంది లబ్ధిదారులకు శనివారం కమల జిన్నింగ్ ఫ్యాక్టరీలో మాజీ ఎమ్మెల్యే నారాయణ రావు పటేల్ అందజేశారు. సుమారు రూ. 10 లక్షల వరకు చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శంకర్ చంద్రే, మాజీ ఎంపీపీ భోజరాం పటేల్, ముత్యం రెడ్డి, బంక బాబు, బషీర్, రామ్ పాల్గొన్నారు.

బస్సుజాత సభను జయప్రదం చేయండి

ఎదులాపురం, డిసెంబర్ 14 : ఆశ కార్యకర్తల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 15 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా బస్సు జాత నిర్వహించనున్నట్లు సీఐటీయూ జిల్లా కార్యదర్శి అన్న మొల్ల కిరణ్ అన్నారు. శనివారం ఆదిలాబాద్‌లోని సీఐటీయూ జిల్లా కార్యాలయంలో ఆశకార్యకర్తలతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరిలో నిర్వహించే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశకార్యకర్తల సమస్యలపైన చర్చలు జరిపి కనీస వేతనం రూ.18వేలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. బస్సు జాతలో జిల్లాలోని ఆశకార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో ఆశ కార్యకర్తల యూనియన్ జిల్లా కార్యదర్శి ఎం సుజాత, నాయకులు లక్ష్మి, పుష్ప, శిరీష పాల్గొన్నారు.

బైక్ దగ్ధం

ఎదులాపురం, డిసెంబర్ 14: షార్ట్ సర్క్యూట్ కారణంగా రన్నింగ్ ఉన్న బైక్‌లో మంటలు చెలరేగి దగ్ధమైన ఘటన ఆదిలాబాద్‌లోని ఎన్టీఆర్ చౌరస్తాలో చోటు చేసుకుంది. రవీందర్ నగర్‌కు చెందిన విజయ్ ఫ్యాషన్ ప్రోను సర్వీసింగ్ చేసుకొని తిరిగి ఇంటి వస్తున్నాడు. ఎన్టీఆర్ చౌరస్తాలో వాహనం నుంచి మంటలు చెలరేగడం గమనించి వాహనాన్ని పక్కకు అపేశాడు. అగ్నిమాపక శాఖ కార్యాలయం ఎదుట బైక్ దగ్ధం అవుతుండడంతో వెంటనే శాఖ సిబ్బంది స్పందించి ఆర్పివేశారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. అసలేం జరుగుతుందని బాధితుడు తెలుసుకునే లోపలే వాహనం దగ్ధమైంది.

వైద్య సిబ్బందికి రెమ్యునరేషన్ ఇవ్వాలి

నిర్మల్ చైన్‌గేట్, డిసెంబర్ 14 : తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున గ్రూప్ 2 పరీక్షల విధులకు హాజరయ్యే వైద్య సిబ్బందికి రెమ్యునరేషన్ ఇవ్వాలని ప్రజారోగ్య వైద్య ఉద్యోగుల సంఘం 3194 నిర్మల్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కృష్ణమోహన్ గౌడ్, కన్నయ్య కోరారు. జిల్లా కలెక్టర్ చొరవ తీసుకుని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని వారు కోరారు.

రోడ్లపై దుకాణ సముదాయాలు నిర్వహిస్తే చర్యలు

నిర్వాహకులతో మాట్లాడుతున్న సీఐ

భైంసా, డిసెంబర్ 14 : రోడ్లపై దుకాణ సముదాయాలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని పట్టణ సీఐ గోపినాథ్ అన్నారు. శనివారం భైంసా మార్కెట్ ఏరియాలో సిబ్బందితో కలిసి పర్యటించారు. నిర్వాహకులు రోడ్లపై తమ వ్యాపారానికి సంబంధించిన వస్తువులను ఉంచి పాదచారులు, వాహనదారులకు ఇబ్బంది కలిగించవద్దని సూచించారు. ఆయన వెంట పోలీసు సిబ్బంది ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★ త్రినేత్ర హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. 8520980099 / 8520874499.
NT-338978-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

కామన్ డైట్ చార్జీల మెనూ ప్రారంభం

తాంసి, డిసెంబర్ 14: తాంసి మండలం కప్పర్ల ఎస్సీ బాలుర వసతి గృహంలో కామన్ డైట్ చార్జీల మెనూతో పాటు బుక్ లెట్‌ను మండల ప్రత్యేకాధికారి వెంకట రమణ , మండల కేంద్రంలోని వసతి గృహంలో ఎంపీడీవో మోహన్ రెడ్డి ఆవిష్కరించారు.

ఇంద్రవెల్లి, డిసెంబర్ 14: ముత్నూర్‌లోని తెలంగాణ గిరిజన బాలికల సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో నూతన డైట్ చార్జీల మెనూను రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు కుమ్ర ఈశ్వరీబాయి ఆవిష్కరించారు.

ఎదులాపురం, డిసెంబర్ 14: ఆదిలాబాద్‌లోని కొలాం ఆశ్రమ పాఠశాలలో ఏర్పాటు చేసిన డైట్, కాస్మోటిక్ చార్జీల పెంపు, వీక్లీ డైట్ మెనూ కార్యక్రమ లాంచింగ్‌లో ఏఎస్పీ సురేందర్ రావ్ పాల్గొన్నారు. ముందుగా ప్రభుత్వం నుంచి వచ్చిన స్టాండర్డ్ అపరేటింగ్ ప్రసెస్ పుస్తకాన్ని విడుదల చేశారు.

నిర్మల్ అర్బన్/భైంసా/కుంటాల/ ముథోల్/కడెం/సోన్ డిసెంబర్ 14 : నిర్మల్‌లోని రాంనగర్ ఆశ్రమ బాలికల పాఠశాలలో కొత్త మెనూ పథకాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, కుంటాలలోని బాలుర వసతి గృహంలో డైట్ చార్జీల పెంపు కార్యక్రమాన్ని భైంసా డీఎల్‌పీవో సుదర్శన్, ముథోల్‌లోని గురుకుల, ఆశ్రమ, ట్రైబల్, ఎంజీబీ పాఠశాలలో నూతన మెనూను ప్రత్యేకాధికారులు, కడెంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఎంపీడీవో అరుణ, నిర్మల్ మండలంలోని డ్యాంగాపూర్ గ్రామంలోని ఆహార మెనూను సీపీవో జీవరత్నం, భైంసాలోని మహాత్మా జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ పాఠశాలలో కామన్ డైట్ చార్జీల మెనూ ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ ప్రారంభించారు.

రక్తదానానికి ముందుకు రావాలి

నిర్మల్ అర్బన్, డిసెంబర్ 14 : రక్తదానంపై అపోహాలు వీడి ప్రతి ఒక్కరూ ముందుకురావాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అర్జుమంద్ అలీ అన్నారు. శనివారం నిర్మల్‌లోని గెలాక్సీ ఫంక్షన్ హాల్‌లో తలసేమ